

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | శనివారం 02 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ప్రయాణికులారా.. జరభద్రం

- గుంతలమయంగా పడంపల్లి, నాగల్‌గావ్ బీటీ రోడ్డు
- ప్రమాదకరంగా మారిన రోడ్డు
- పట్టించుకోని అధికారులు



7లో...

ఎయిడ్స్‌తో భయం లేదు

- అవగాహన కలిగి ఉండాలి
- మందులు వాడాలి
- ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీలో వైద్యుల సూచన



8లో...



మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

3న ప్రజాసంక్షేమ ప్రభుత్వం

- ప్రజలు స్పష్టంగా మార్పు కోరారు
- బీఆర్ఎస్‌కు 25 సీట్లకంటే ఎక్కువ రావు
- నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

డిసెంబర్ 3న ప్రజా సంక్షేమ ప్రభుత్వం ఏర్పడబోతోందని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. తమది సెక్యులర్ పార్టీ అని అన్నారు. దొర అరాచక, నియంత పాలనపై తెలంగాణ ప్రజలు విసుగు చెందారని, స్పష్టంగా ప్రజలు మార్పు కోరారని తెలిపారు. కుటుంబ పాలనకు, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వార్త మెయిన్ పేజీలో...

బాన్సువాడ ఓటర్లు

ఆదరించేదెవరినో?

- ఇరువురి మధ్య తీవ్ర పోటీ
- అభివృద్ధి.. మార్పు ఏది గెలుపొందేనో..?

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఎన్నికల ఘట్టం తుది అంకానికి చేరటంతో ఇక జరుగబోయే పోలింగ్ ఫలితాలపైనే అందరి దృష్టి బాన్సువాడ నియోజకవర్గం పైనే కేంద్రీకృతమైంది. దాదాపు రెండు నెలల పాటు నువ్వా.. నేనా అన్నట్టు తలపడిన ప్రధానపార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రుల భవితవ్యాన్ని ఓటర్లు నిర్ణయించబోతున్నారు. అభివృద్ధి, సంక్షేమం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి అనుకూలంగా ఉండడం, ప్రజల్లో మార్పు, కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే వాదనలో కాంగ్రెస్ పార్టీకి ఓటర్ల మద్దతు పలికింది. దీంతో ఇరువురు అభ్యర్థులు గెలుపు ధీమాలో ఉన్నారు. ఈ దఫా ఎన్నికలు హెూరాహెూరీగా సాగుతున్న నేపథ్యంలో ఫలాన అభ్యర్థి విజయం సాధిస్తారని ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది.



2లో...

సర్వత్రా ఉత్కంఠ

గెలుపోటములపై అంచనాలలో తలమునకలవుతున్న అభ్యర్థులు

- పోలింగ్ సరళిపై లెక్కలు వేసుకుంటున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో గురువారం అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలో 68.5శాతం పోలింగ్ నమోదయ్యింది. ఈ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఆటోల నుంచి వ్యాన్‌లకు అధునాతన రీతిలో ఎల్ఈడి ప్రచార తెరలు ఏర్పాటు చేసి జోరుగా ప్రచారం చేశారు. గురువారం జరిగిన ఎన్నికలలో అభ్యర్థులు పోలింగ్ జరుగుతున్న తీరును స్థానిక నాయకులు, కార్యకర్తలు ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఓట్ల సర్వేలో నిమగ్నమయ్యారు. ఏ వర్గానికి చెందిన ఓటర్లు ఎవరికి ఓటు వేస్తున్నారంటూ గంటగంటకూ తెలుసుకుంటూనే ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ అభ్యర్థికి ఓట్లు పడేలా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ మచ్చిక చేసుకుంటూ శ్రమించారు.



2లో...

బీజేపీ నాయకుల బెదిరింపుతో

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మృతదేహంతో బీజేపీ నాయకుల ఇంటి వద్ద ఆందోళన.. పోలీసుల హామీతో విరమణ



రాజాగౌడ్ (ఫైల్)

నవతెలంగాణ-భీంగల్

బీజేపీ నాయకుల బెదిరింపుతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన భీంగల్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బెజ్జోర గ్రామానికి చెందిన తొనిగండ్ల రాజాగౌడ్ (45) అనే వ్యక్తి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గ్రామంలో బీఆర్ఎస్ ఓటర్ల వద్ద ఉండడంతో వారికి మద్దతు ఇస్తున్నావని అదే గ్రామానికి చెందిన బిజెపి నాయకులు మధు, మహేందర్, లక్ష్మీ ప్రసన్న, నర్సు 'నీ అంతు చూస్తాం' అని బెదిరించడంతో మనస్థాపానికి గురైన రాజాగౌడ్ గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. గ్రామ పరిసరాలలో వెతకగా శుక్రవారం దేవి గుడి వద్ద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడు. మృతుని బంధువు తొనిగండ్ల రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహంలో మృతుడి కుటుంబీకులు బీజేపీ నాయకుల ఇంటివద్ద నిందితులను కఠినంగా శిక్షించాలని ఆందోళన చేపట్టారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు.



సర్వత్రా ఉత్కంఠ

- గెలుపోటములపై అంచనాలలో తలమునకలవుతున్న అభ్యర్థులు
- పోలింగ్ సరళిపై లెక్కలు వేసుకుంటున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో గురువారం అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలో 68.5శాతం పోలింగ్ నమోదయ్యింది. ఈ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఆటోల నుంచి వ్యాన్‌లకు అధునాతన రీతిలో ఎల్‌ఈడి ప్రచార తెరలు ఏర్పాటు చేసి జోరుగా ప్రచారం చేశారు. గురువారం జరిగిన ఎన్నికలలో అభ్యర్థులు పోలింగ్ జరుగుతున్న తీరును స్థానిక నాయకులు, కార్యకర్తలు ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఓట్ల సర్వేలో నిమగ్నమయ్యారు. ఏ వర్గానికి చెందిన ఓటర్లు ఎవరికి ఓటు వేస్తున్నారంటూ గంటగంటకూ తెలుసుకుంటూనే ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ అభ్యర్థికి ఓట్లు పడేలా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ మచ్చిక చేసుకుంటూ శ్రమించారు.

ఓటర్లు బయట నాయకులకు ఒక మాట చెబుతూ పోలింగ్ బూత్‌లో వారు ఎవరికి ఓటేశారో తెలియకుండా అంతు చిక్కని ప్రశ్నలా మారింది. ఓటర్లు నాయకులకు మీ పార్టీకే ఓటు వేసామంటూ చెబుతున్న నాయకులు నమ్మలేని పరిస్థితి ఎదురైంది. నాయకులు పైకి గంభీరంగా ఉన్న లోలోపల మదన పడుతూనే ఉన్నారు. ఓటర్లు వారి మనసులో మాట చెప్పకుండా వారు ఎవరికి ఓటు వేయాలనుకున్నారో వారికే ఓటు వేసి తమ పని తాము కానిచ్చారు. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు భారీగా ఖర్చుకు వెనకాడకుండా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినట్లు సర్వత్రా చర్చ కొనసాగింది.

ఫలితాలపై ఉత్కంఠ..

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడనుండడంతో అంతటా ఉత్కంఠ నెలకొంది. తమకు ఎన్ని ఓట్లు వచ్చాయోనని అభ్యర్థులు బేరీజు వేసుకుంటూ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఏ మండలంలో, ఏ గ్రామంలో ఎన్ని ఓట్లు పోలయ్యాయి, తమకు ఎన్ని ఓట్లు వచ్చాయంటూ కార్యకర్తలు, నాయకులతో చర్చిస్తున్నారు. దాంతో శుక్రవారం పార్టీ కార్యకర్తలు నాయకులు ఫలితాల తీరుపైనే చర్చిస్తూ బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. ఫలితాలు ఎలా వస్తాయోనంటూ లెక్కలు వేసుకుంటూ ఉన్నారు.

ముఖ్యంగా బోధన్ నియోజకవర్గంలో ఎస్సీ, బిసి, మైనార్టీ ఓట్లే అభ్యర్థి విజయానికి కీలకం. కానీ తెలంగాణ ప్రభుత్వం తీరుపై ఓటర్లు వ్యతిరేకత కలిగి ఉండడంతో బీఆర్ఎస్ పార్టీకి ఆశించినంత ఓట్లు పడలేదని ప్రచారం కొనసాగింది. అలాగే ఈ ఎన్నికలలో ఓట్లతో ప్రభుత్వాన్ని మార్చాలనే చర్చ.. ఒకవైపు సాగుతూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓట్లు పడినట్లు చర్చ అభ్యర్థులలో గందరగోళానికి గురిచేశాయి. దాంతో ఎక్కడ చూసినా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ పార్టీలకు ఎన్ని ఓట్లు వచ్చాయంటూ టెన్షన్ పడే సందర్భాలు కనపడ్డాయి. బోధన్ నియోజకవర్గంలో బిజెపి ప్రచారం జోరుగా కొనసాగిన ఫలితాలలో మూడో స్థాయికి చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే బీఎస్పీ పార్టీ అభ్యర్థి ఆశించనంతమేర ప్రచారం చేరలేదని విమర్శ ఉంది. దాంతో ఈ అభ్యర్థికి వారు ఊహించినమేరకు ఓట్లు రాలేని పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనా బోధన్ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థికి మెజార్టీ వస్తుందో, బోధన్ ఎమ్మెల్యే అయ్యేదెవరోనంటూ జనం ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

బాన్సువాడ ఓటర్లు ఆదరించేదెవరినో?

- ఇరువురి మధ్య తీవ్ర పోటీ
- అభివృద్ధి.. మార్పు ఏది గెలుపొందేనో..?

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఎన్నికల ఘట్టం తుది అంకానికి చేరటంతో ఇక జరుగబోయే పోలింగ్ ఫలితాలపైనే అందరి దృష్టి బాన్సువాడ నియోజకవర్గం పైనే కేంద్రీకృతమైంది. దాదాపు రెండు నెలల పాటు నువ్వా.. నేనా అన్నట్టు తలపడిన ప్రధానపార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రుల భవితవ్యాన్ని ఓటర్లు నిర్ణయించబోతున్నారు. అభివృద్ధి, సంక్షేమం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి అనుకూలంగా ఉండడం, ప్రజల్లో మార్పు, కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే వాదనలో కాంగ్రెస్ పార్టీకి ఓటర్ల మద్దతు పలికింది. దీంతో ఇరువురు అభ్యర్థులు గెలుపు ధీమాలో ఉన్నారు. ఈ దఫా ఎన్నికలు హెూరాహెూరీగా సాగుతున్న నేపథ్యంలో ఫలాన అభ్యర్థి విజయం సాధిస్తారని ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది.

బాన్సువాడ నియోజకవర్గంలో ఈ దఫా ఎన్నికల ఫలితాలు సస్పెన్స్ త్రిల్లర్ సినిమాను మరిపించేలా సాగే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇక్కడ ముఖ్యంగా అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నువ్వానేనా అన్నట్టు కన్పిస్తుండటం, అటు బీజేపీ పార్టీ కూడా చాపకింద నీరులా ఓటు లాగే ప్రయత్నం చేస్తుండటంతో ఇక్కడ



ఎవరు గెలిచినా రెండు మూడు వేల ఓట్ల తేడాతోనే గెలిచే అవకాశాలున్నాయి. జరిగిన అసెంబ్లీ ఎన్నికలు గ్రామాల్లో స్థానిక ఎన్నికల మాదిరిగా నువ్వా నేనా అనే రీతిలో గ్రామస్థాయి లీడర్లు ఉట్టిపడి ఓటర్లను చైతన్యం పరిచారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని గ్రామాలకు రప్పించడానికి నానావస్థలు పడ్డారు.

ఆదివారం జరిగే పోలింగ్ ఫలితాలపైనే అందరి దృష్టి బాన్సువాడ పైనే కేంద్రీకృతమైంది. ఎందుకంటే బాన్సువాడ నియోజకవర్గం సంక్షేమ పథకాలు అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవడంతో పాటు నియోజకవర్గంలో 14 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం చేసి రాష్ట్రంలో ఆదర్శంగా బాన్సువాడ నిలిచింది. అలాగే రాష్ట్రంలో స్పీకర్ పదవి చేసిన వారు ఎన్నికల్లో గెలవరని మూఢ విశ్వాసానికి తెర దించనున్నది. రాష్ట్రంలో మార్పు జరగాలనే నినాదంతో ఎన్నికల భారీలో దిగిన కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు లభిస్తుందనే ధీమాలో బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి ధీమాలో ఉన్నారు. ఒకవైపు సంక్షేమం అభివృద్ధి పోటీ పడగా మరోవైపు మార్పు జరగాలని నినాదంతో పోటీలోకి వెళ్లారు. అభివృద్ధి గెలుస్తుందా, మార్పు గెలుస్తుందా ఇందులో ఏది గెలుస్తుందో చెప్పలేని స్థితిలో ఓటర్లు ఉన్నారు. జరిగిన ఎన్నికల్లో స్వతంత్రులు గనుక భారీగా ఓట్లను చీలిస్తే ఇక్కడ గెలుపు ఓటములు తారుమారు అయ్యే పరిస్థితి కన్పిస్తుండటంతో నిన్న, మొన్నటి వరకు కన్పించిన ట్రెండ్ మారిపోయింది. మారిన సమీకరణల నేపథ్యంలో ఆదివారం జరిగే పోలింగ్ ఫలితాలు ఎవరికి అనుకూలంగా ఉండబోతుందన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

కాలినడకన శబరిమలకు బయలుదేరిన స్వాములు

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి, బాన్సువాడకు చెందిన స్వాములు కాలినడకన శబరిమలైకి బయలుదేరారు. శుక్రవారం కామారెడ్డి పట్టణానికి చెందిన నలుగురు స్వాములు, బాన్సువాడ పట్టణానికి చెందిన స్వాములు కలిసి బాన్సువాడ నుంచి శబరిమల పాదయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా పాదయాత్ర క్షేమంగా జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అర్చకులు కన్నయ్య శాస్త్రి, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పిప్పిరి శ్రీనివాస్, శివ బంధం నవీన్, శివకుమార్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాయామ ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-గాంధారి



రోడ్డు ప్రమాదంలో వ్యాయామ ఉపాధ్యాయుడు మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని పోతంగల్ కలన్ వద్ద చోటుచేసుకుంది. మండలంలోని కాటేవాడి తండాకు చెందిన నరేష్ (30) సంవత్సరాలు కాటేవాడి తాండ నుంచి పోతంగల్ మీదుగా బాన్సువాడ వెళ్తున్న సమయంలో గురువారం రాత్రి 11 గంటల సమయం ప్రాంతంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కంకర కుప్పకు ఢీకొనడంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడు బిచ్కుందలోని ఎంజెపీ బాలుర పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

విజేతలను అభినందించిన ప్రిన్సిపాల్

నవతెలంగాణ-కామారెడ్డి

2023 సంవత్సర ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులతో స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలోని సెమినార్ హాల్‌లో ఎయిడ్స్ నియంత్రణలో యువత పాత్ర పేరుతో నిర్వహించిన వివిధ రకాల పోటీలలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ మేకింగ్ పోటీలో మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ విద్యార్థిని గోలీ నిరీక్షణ మొదటి బహుమతిని, రంగోలి పోటీలో డిగ్రీ విద్యార్థిని కృష్ణవేణి మొదటి బహుమతిని, వ్యాసరచన పోటీలో రెండవ బహుమతిని డిగ్రీ విద్యార్థిని సన పొందారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల నుంచి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయకుమార్ అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల సాంఘిక, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు ఆయా పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందుతుందన్నారు.

ఈ రోజుల్లో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఎంతో అభివృద్ధి జరిగినప్పటికీ ఎయిడ్స్ నియంత్రణలో చికిత్స విధానం మాత్రం అందుబాటులో లేదని దాన్ని నియంత్రించడమే తప్ప చికిత్స చేసుకొని తగ్గించుకోవడం రోగాన్ని తగ్గించుకోవడం జరగదని, ఇట్లాంటి పరిస్థితుల్లో సమాజంలోని ప్రతి వర్గాల ప్రజలతోపాటు యువత ముఖ్యంగా విద్యార్థులు ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండి ఇలాంటి ప్రాణాంతకమైన రోగాల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవడంతోపాటు సమాజంలోని ఆయా వర్గాలను కూడా చైతన్యపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎయిడ్స్ బారిన పడిన రోగులకు మనో నిబ్బరాన్ని ఇవ్వడంతో పాటు చికిత్స విధానంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్‌డబ్ల్యూ హెచ్ఓడి-ఎం.చంద్రకాంత్, ఎన్ఎస్-ఎస్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు చంద్రశేఖర్, జి.రమేష్, పెలాజ్ అలాగే విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరుడైన పోలీస్ కిష్టయ్య 14వ వర్ధంతిని శుక్రవారం సాలూర మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కిష్టయ్య చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లింగయ్య, ఉపాధ్యక్షులు భూమయ్య, సొసైటీ డైరెక్టర్ సంగెపు భూమయ్య, గంగాధర్, సురేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ఎవరి లెక్కలు వారివే

- భవితవ్యం తెలేది రేపే • పోలింగ్ సరళిపై ఆరా • ఆందోళనలో అభ్యర్థులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పోలింగ్ సరళిపై ఎవరి లెక్కలు వారివే.. ఉదయం నుండి సాయంత్రం వరకు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో ప్రధాన పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు లెక్కల్లో బిజీ బిజీగా గడుపుతున్నారు. గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో బీజీ బీజీగా ఉన్న నాయకులు శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు గురువారం జరిగిన పోలింగ్ సరళి పై వివరాలపై బేరీజు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రాంతాలు, గ్రామాలు, తండాల్లో ఉన్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక ఎన్నికలు పూర్తవడంతో అభ్యర్థులు శుక్రవారం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ సరళిపై ఆరా తీస్తు ఏయే ప్రాంతాల్లో తమకు ఎక్కువ, తక్కువ ఓట్లు పోలయ్యాయి.. ఎక్కడెక్కడ మెజార్టీ వస్తుంది. ఏ



ప్రాంతం, గ్రామాల్లో పట్టు లేదో బేరీజు వేసుకుంటు గడిపారు. తక్కువ, ఎక్కువ ఓట్లు వచ్చాయనే దానిపై లెక్కలు వేసు కుంటున్నారు. గత ఎన్నికల్లో తమకు వచ్చిన ఓట్లు, ప్రస్తుత పరిస్థితుల్లో తమ విజయావకాశాలు ఎలా ఉంటా యని అంచనాకు వస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా "మార్పు" వస్తే తమ పరిస్థితి ఏంటి అని లోలోన మదన పడుతున్నారు.

ఈవిఎం లలో భవితవ్యం..


నిజామాబాద్ నాగారం లోని పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి జిల్లాలోని అరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఆదివారం ఉదయం 8 గం టలకు కౌంటింగ్ మొదలు కానున్న సంగతి తెలిసిందే. తొలుత బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1గంటల లోపు ఫలితాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఆర్మూర్ 76.02, బోధన్ 77.92, బాన్సువాడ 81.29,నిజామాబాద్ అర్బన్, 61.66,నిజామాబాద్ రూరల్ 76.43,బాల్కొండ 79.72,గా పోలింగ్ శాతం నమోదైంది.2018లో 79.17శాతం పోలింగ్ నమోదైంది. ఇది ఎవరికి లాభం, నష్టం జరుగుతుందోనని ఆవేదన చెందుతున్నారు.

74.68 శాతం

పోలింగ్ నమోదు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సగటున 74.68 శాతం పోలింగ్ నమోదయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఆర్మూర్ సెగ్మెంట్లో 76.02శాతం, బోధన్ నియోజకవర్గంలో 77.92 శాతం, బాన్సువాడ సెగ్మెంట్లో 81.29 శాతం, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 61.66శాతం, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 76.43 శాతం, బాల్కొండ సెగ్మెంట్లో 79.72 శాతం ఓటింగ్ నమోదయ్యిందని కలెక్టర్ వెల్లడించారు.

ఓటు వేసేందుకు

పట్నం నుండి వచ్చిన యువత

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ విద్యానగర్ కాలనీకి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న, ఉద్యోగాలు చేస్తున్న యువతి యువకులు ఓటు వేసేందుకు హైదరాబాద్ నుండి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ .. ప్రజా ప్రతినిధులు సమర్ధులు అయితే పాలన సజావుగా సాగుతుందని. తాము ప్రాతినిధ్యం వహించే ప్రాంత ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కష్టసుఖాల్లో నేనున్నానని భరోసా కలిగించేలా నాయకులు పనిచేయాలని అన్నారు.



విజయం కోసం కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు

- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి




శాసనసభ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటి నుండి నిత్యం తన విజయం కోసం కృషి చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అభిమానం, ఆధరణతో బాల్కొండ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరబోతుందని, బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ విజయం కోసం రాత్రి, పగలు కష్టపడిన అందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఓటింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించిన ఎన్నికల అధికారులకు అభినందనలు తెలిపారు. సహకారం అందించిన మీడియా సంస్థలకు, విలేకరులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మీ అందరి అభిమానం, సహకారం ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

పైకి గంభీరం.. లోపల భయం

- క్షణక్షణం అభ్యర్థుల్లో ఆందోళన

నవతెలంగాణ-మోపాల్

నిజామబాద్ రూరల్ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు ఆదివారం జరిగే ఎన్నికల కౌంటింగ్ వరకు క్షణం ఒక యుగంగా గడుస్తుంది. పైకి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్న, లోపల మాత్రం భయంతో ఇబ్బంది పడుతున్నారు. దాదాపు ఇంత ఖర్చు పెట్టి కూడా గెలవకపోతే మా పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. ఇక్కడి అభ్యర్థి మాత్రం దాదాపు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈసారి గెలిస్తే తమ పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి వస్తానని గంపెడాశతో ఉన్నాడు ఒకవేళ జరగరాని జరిగితే పరిస్థితి ఏంటని ఇన్ని రోజులు అధికారంలో ఉండి ఇప్పుడు ఒకవేళ ఉంటే జీర్ణించుకునే పరిస్థితిలో ఉండలేరు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి తెలంగాణ ఉద్యమకారుడిగా, రెండోసారి ఎలక్షన్లలో పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పెద్ద మొత్తంలో ఖర్చుపెట్టారనేది బహిరంగ రహస్యం. ఈసారి విజయవకాశాలపై ఆశతో ఉన్నా కూడా ఎక్కడో ఒక చిన్న అంతర్మదనంతో ఉన్నట్టు సమాచారం. ఒకవేళ ఓటమి అంచుల్లో ఉంటే తమ పరిస్థితి ఏంటని తన రాజకీయ



జీవితం ప్రశ్నార్ధకమవుతుందని దాదాపు ఆరు నెలల నుంచి నిరంతర ప్రత్యేకంగా కష్టపడుతూనే ప్రజల మధ్యలో ఉన్నారు. ఒకవేళ ప్రజలు మార్పు కోరుకుంటున్నారా లేక ప్రస్తుత ప్రభుత్వంవైపు ఉన్నారా.. అనేది తేలాల్సిన విషయం. ప్రస్తుతం అన్ని సర్వేలు ఒక దిక్కున కాంగ్రెస్ పార్టీ అవతరిస్తుందని మరో దిక్కున హంగ్ అయ్యే అవకాశం ఉందని అంచనాలకు మించి సర్వేలు చెప్తున్నాయి. ఒకవేళ హంగు పరిస్థితి వస్తే మాత్రం రాష్ట్రంలో అవినీతి ఎక్కువ అవుతుందని ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని. గవర్నమెంట్ ఉంటుందో .. పడిపోతుందో ఊహించడమే ప్రశ్నార్థకం. దాదాపుగా మన రాష్ట్రంలో ఉమ్మడిగా ఉన్నప్పటి నుంచి హంగ్ అవకాశాలు చాలా తక్కువ. కానీ ఈసారి ఎలక్షన్ మాత్రం కొత్త నడవడికరి నాంది పలుకుతుందా అనేది ప్రశ్నార్థకం. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బిజెపి మాత్రం చాప కింద నీరుల పెద్ద మొత్తంలో ఓట్లకు గండి కొట్టే పరిస్థితి ఏర్పడింది ఒకవేళ ఇది అధికార పార్టీకి అనుకూలమా.. లేక ప్రతిపక్ష పార్టీకి అనుకూలమా అని ఎవరు చెప్పలేని స్థితిలో ఉన్నారు. రూరల్ నియోజకవర్గం ఉమ్మడి జిల్లాలోని పెద్ద నియోజకవర్గం. దాదాపు 7 మండలాలతో మేజర్ గ్రామపంచాయతీలతో ఇమిడి ఉంది. తెలంగాణ ఉద్యమ సెంటిమెంటా లేదా బాజీరెడ్డి మాస్ ఇమేజ్తోనో వరుసగా రెండుసార్లు అధికారంలో చేపట్టింది. కానీ ముచ్చటగా మూడోసారి మాత్రం అధికారంకు దూరమయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. కొంత ప్రస్తుత ప్రభుత్వం పైన వ్యతిరేకత, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు రైతు రుణమాఫీ పైన రైతులు, మహిళలు పెద్ద మొత్తంలో కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు అంతర్గత సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వ విషయానికొస్తే ఇక్కడ స్థానిక సభ్యుడిపై మంచి అభిప్రాయం ఉన్న సెకండ్ క్యాడర్ పైన ప్రజలు విరక్తి చెందారు. ముఖ్యంగా దళిత బంధు వచ్చిన వారు కూడా అధికార పార్టీకి సపోర్ట్ చేయలేదు.. వారిని సంప్రదిస్తే మాకు ఏమైనా ఫ్రీగా ఇచ్చారా.. మా దగ్గర రెండు లక్షలు మూడు లక్షలు కమిషన్లు తీసుకున్నట్టు బహిరంగానే అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ విషయానికొస్తే దాదాపు పది సంవత్సరాల నుండి ప్రతిపక్షంలో ఉండడం వల్ల నాయకులందరూ కలిసికట్టుగ ముఖ్యంగా టికెట్ ఆశించిన నగేష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి సైతం ఇక తాటిపైన ఉండడం చివరి నిమిషంలో మాజీ మంత్రి మండవెంకటేశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడం మరింత బలం చేకూరింది. డబ్బులు విషయంలో గానీ క్యాడర్ విషయంలో కానీ ఇక్కడ కూడా పోల్ మేనేజ్మెంట్లో ఇబ్బందిగా కలగకుండా చేయడం గొప్ప విషయం. అలాగే రేవంత్ రెడ్డి మాస్ ఇమేజ్ కూడా ఎంతో బలం చేకూర్చింది. ఇంకా రేపట్టి వరకు వేచి చూడాల్సిన అవసరం ఉంది.. కానీ ప్రతి అభ్యర్థికి ముఖ్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు అనుక్షణం ఒక యుగంగా గడుపుతున్నారు. నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ఉన్నట్టు మాత్రం సర్వేద్వారా తెలుస్తోంది.

ప్రశాంత్ రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక జేపీ కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ప్రశాంత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని పూజించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేపీ కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో జిజీ ఫౌండేషన్ అధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి మాతృమూర్తి గుజరాతి గంగామణి 6వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. నిరుపేద మహిళలకు, పురుషులకు వస్త్రాలు, పండ్లు, నగదు పంపిణీ చేసినట్టు నివేదన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, జి జీ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ

- స్ట్రాంగ్ రూమ్ లకు చేరిన ఈవీఎం
- పరిశీలకులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్
- సీసీ కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ
- సాయుధ బలగాల పహారా
- 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లాలోని ఆరు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిటమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చారు. ఆయా సెగ్మెంట్ల నుండి ఓట్ల లెక్కింపు కేంద్రాలైన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు ఈవీఎంలను తరలించారు. వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూంలలో ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా క్రమపద్ధతిలో అమర్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేశారు. జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి గందరగోళం, లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి సోమవారం ఉదయం 6.00 గంటల వరకు 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీపీ కల్మేశ్వర్లు పై అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీ జయరాం, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఓటు పడేనా.. పోటు పడేనా..

- ఎవరి ధీమా వారిదే



నవతెలంగాణ-మోర్తాడ్

బాల్కొండ నియోజకవర్గంలో ఓటుపడేనా.. పోటుపడేనా? అనే చర్చ ఉధృతంగా కొనసాగుతుంది. 20 రోజులుగా ఇరుపక్షాల పార్టీల వాళ్లు కుల సంఘాలు, మహిళలు, అభిమానులను పొందడానికి ఎన్నో విశ్వ విశ్వప్రయత్నాలు చేశారు. నియోజకవర్గంలో పోటాపోటీగా ఉన్న అభ్యర్థులకు జనం తండోపతండాలుగా తరలివచ్చిన ఎవరు సింహాసనాన్ని అధిగమిస్తారు అనే చర్చ జరుగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోరు కొనసాగుతుందని ఆశించగా, ఒకసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలంటూ కొంతమంది, అభివృద్ధికి అవకాశం ఇవ్వాలంటూ మరి కొంతమంది సమాధానాలు ఇస్తూ వచ్చారు. చివరిగా ఓటర్లను మభ్యపెట్టడానికి ముగ్గురు చేసిన ప్రయత్నాలు ఎవరిని విజయం వరిస్తుందని ఓటింగ్ ముగిసిన నుండి చర్చనీయాంశంగా మారింది. అధికార బీఆర్ఎస్ పార్టీ 2000 ఒక ఓటుకు ఇచ్చింది. ఈక్రమంలో మరికొంతమంది తమకు డబ్బులు ఇవ్వడంలేదని అనడంతో రూ.1500 ఇచ్చినట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ 500 మహిళలకు, బిజెపి ఒక వ్యక్తికి 500 రూపాయల చొప్పున ఇచ్చింది. 500 రూపాయలు విజయం సాధిస్తుందా 2000 రూపాయలు ప్రభావం పడుతుందంటే నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఓటర్లు మాత్రం ఎలాంటి విషయాలను బహిర్గతం చేయకుండా సామరస్యంగా మౌనంతో ఓటును వినియోగించుకొని వెళ్లారు. ఏ పార్టీ నేత అడిగిన తమకే ఓటు వేశామంటూ సమాధానాలు చెప్పడంతో తామే విజయం సాధిస్తామంటూ ముగ్గురు నేతలు ధీమాతో ఉన్నారు. అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు ఇతర పార్టీ నేతలకు ఇవ్వని డబ్బులు కారణంగా ఓట్లు శాతం తగ్గుతుందంటూ కొంతమంది, పది సంవత్సరాల అధికారంలో ఉన్నాడు కాబట్టే 2000 ఇచ్చాడు. గతంలో ఎందుకు ఇవ్వలేదని కొంతమంది ప్రశ్నిస్తుండగా, ఎలాంటి అధికారం లేని సునీల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున 500 ఇవ్వడం సరైనదని అంటూ, డబ్బులు ఇవ్వకుండా అతనికి ఓటు వేయాలని కొంతమంది అనడం గమనార్హం. బాల్కొండ నియోజకవర్గం ఎన్నడు లేని విధంగా బిజెపి అభ్యర్థ ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడం భారీ చర్చనీయాంశంగా మారగా యువకులు యువత అధికంగా మౌనంతో కూడిన ఓటును వేశారు అనేది చర్చనీయాంశంగా మారింది. వీరి ఓటు అధికార పార్టీగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కా లేక కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఓటు వేశారా అనేది ఎవరికి అర్థం కాని అంశంగా మారింది. ప్రజల్లో మాత్రం 2000 ఓటుకు పడిందా లేక విజయశాంతి కాంగ్రెస్ అభ్యర్థి వైపు ప్రచారం ఓటు పడిందా అనేది చర్చనీయాంశంగా మారింది. మూడో తేదీన వచ్చే ఫలితాలు ఓటు పడిందా ఓటు పడిందా అనేది బహిర్గతమవుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సీనియర్ జడ్జ్ సెక్రెటరీ లీగల్ సర్వీస్ అథారిటీ పద్మావతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

హెచ్ఐవి తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే మనం హెచ్ఐవి నివారించగలమని జిల్లా సీనియర్ జడ్జ్ సెక్రెటరీ లీగల్ సర్వీస్ అథారిటీ పద్మావతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినం 2023 పురస్కరించుకొని ప్రభుత్వ గిర్ రాజ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన జిల్లా సీనియర్ జడ్జి, సెక్రటరీ లీగల్ సర్వీస్ అథారిటీ పద్మావతి మాట్లాడుతూ.. ప్రస్తుతం హెచ్ఐవి తగ్గు ముఖం పట్టినప్పటికీ ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉన్నప్పుడే మనం హెచ్ఐవిని నివారించ గలుగుతామని అన్నారు. దీని కొరకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అలాగే హెచ్ఐవి సోకిన వారి పట్ల వివక్ష లేకుండా ఉండాలని, వారి హక్కులకు భంగం కలగకూడదని అని అన్నారు. తమ వంతు కృషిగా ఈ సంవత్సరం ట్రాన్స్ జెండర్స్ ఇద్దరికి , సెక్స్ వర్కర్స్ కు ఉద్యోగాలు అలాగే లేబర్ కార్డ్స్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం. సుదర్శనం మాట్లాడుతూ.. జిల్లాలో గతంలో 5.4 శాతం నుండి 0.39 వరకు తగ్గించగలిగామని అలాగే తల్లి నుంచి బిడ్డకు రాకుండా కాపాడగలుగుతున్నామని, అలాగే ముందు ముందు జీరో హెచ్ఐవి దిశగా జిల్లా ను చేయడానికి ప్రయత్నిస్తామని అన్నారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, పోస్టర్ మేకింగ్, రంగోలి కార్యక్రమాలు నిర్వహించి జడ్జి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏసీపి కిరణ్ కుమార్, జిజిహెచ్ సూపరిడెంట్ ప్రతిమ రాజ్, డి డబ్ల్యు ఓ రసూల్ భి గారు,జైలరు రాజశేఖర్ రెడ్డి, ఎన్వైకే కోఆర్డినేటర్ శైలి బెల్లాల్, దివ్య డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. రామ్మోహన్, అంతుల్, డాక్టర్. అనుపమ , స్నేహ సొసైటీ పీడీ సిద్ధయ్య, డి పి ఎ సుధాకర్,జిల్లా టిబి మరియు హెచ్ఐవి కోఆర్డినేటర్ రవిగౌడ్, నిజాం అభయ, వర్ల్డ్ చైల్డ్ ఫండ్ ఇండియా, సూర్య ఆరోగ్య సంస్థ, సాథి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ సిబ్బంది, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తప్పవు

- ఆక్రమించిన ఆటవీ భూమిని పరిశీలించిన రేంజ్ అధికారి



అటవీ భూమిని పరిశీలిస్తున్న రేంజ్ అధికారి రవిమోహన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండలంలోని నక్కలగుట్ట తండా పరిధిలో గల నడిమితండా వద్ద ఉన్న ఆటవీ ప్రాంత భూమిని కొందరు అక్రమంగా చదును చేసి దున్నిన ప్రదేశాన్ని శుక్రవారం ఇందల్‌వాయి అటవీశాఖ రేంజ్ అధికారి రవిమోహన్ భట్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో అక్రమంగా భూమిని చదును చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి వెళ్ళిన అటవీ సిబ్బందిపై దాడి చేయడం సబబు కాదని, దాడి చేసిన వారందరిపై త్వరలో చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట సెక్షన్ అధికారి మానస, సాయి-కష్ణ, బీట్ అధికారులు ప్రవీణ్, బెస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

లబ్ డబ్.. లబ్ డబ్..

- త్రిముఖ పోరులో గెలుపెవరిదో
- రేపే ఎన్నికల ఫలితాలు

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ పరిధిలోని అధికార బీఆర్ఎస్ పార్టీతో పాటు కాంగ్రెస్, బీజెపి నేతల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఉత్తర తెలంగాణలోనే కీలకమైన జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య త్రిముఖ పోరు నడిచింది. దీంతో రేపు వెలువడే ఫలితాలపై ఆసక్తి నెలకొంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం ఉత్కంటగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల ఫలితాల విషయమై జిల్లాలో జోరుగా బెట్టింగులు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని మాక్లూర్, ఆలూర్, నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లోని వివిధ వివిధ గ్రామాల్లో వృద్దుల నుండి తొలిసారిగా ఓటు వచ్చిన యువతి యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

2018 ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గం నుండి 79.08 పోలింగ్ శాతం కాగా ఈసారి ఎన్నికల్లో సాయంత్రం ఐదు గంటల వరకు68.34 కాగా రాత్రి వరకు 76.01గా నమోదైంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్ రెడ్డి. ఆర్మూర్ నుంచి మొదలైన పోరు. తెలంగాణ ఉద్యమ కార్యాచరణకు గులాబీ పార్టీ రాజకీయ శక్తిగా మారేందుకు దశ దిశను చూపింది ఆర్మూర్. ప్రత్యేక రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసుకున్నది. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ఈ ప్రాంతంతో విడదీయని సంబంధం ఉంది. 2013 ఏప్రిల్ 27న ఆర్మూర్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతినిధుల మహాసభ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడోసారి బీఆర్ఎస్ అధినేతగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఏ పార్టీతో పొత్తు ఉండదని ఒంటరిగానే పోరాటం చేస్తామని ఎన్నికల సైరన్ మోగించడం అప్పట్లో ప్రత్యేకతను సంతరించుకుంది. సుమారుగా ఐదు గంటలపాటు 40 ఎకరాల్లో 35 వేలకు పైగా మందితో నిర్వహించిన సభలో చేసిన తీర్మానాలు అవి అమలై కనిపిస్తుండడం విశేషం.

2014 మే 13 అక్షయ తృతీయ రోజు ఆర్మూర్‌కు వచ్చిన కేసీఆర్ మొదటి ఎమ్మెల్యే టికెట్‌కు ఆశన్నగారి జీవన్ రెడ్డి పేరును ప్రకటించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తాము చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తిరిగి మళ్లీ గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలన్న వినయ్‌రెడ్డి



సేవా కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ ప్రజలకు ఎంతో చేరువైన పొద్దుటూరి వినయ్ రెడ్డి గెలుపు ధీమాలో ఉన్నారు. రాష్ట్రంలోనే అధికారం చేపట్టాలనే ఉద్దేశంతో దూకుడుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన కార్నర్ మీటింగ్ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపించింది. బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒక్కటేనని రాహుల్ తన ప్రసంగంలో పదేపదే పేర్కొన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో పసుపు రైతులను తప్పుడు వాగ్దానాలతో మోసం చేసిన ప్రధాని మోడీ బిజెపి నాయకులు పసుపు బోర్డు అంటూ ప్రకటనలు చేయడం ఎన్నికలవేళ మోసం చేస్తున్నారని విజయ బేరి బస్సు యాత్రలో పేర్కొన్నారు.

వివక్షత లేని పాలన అందిస్తామన్న పైడి..

నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమి లేదని కేంద్రం ఇచ్చే పంచాయతీ నిధులతోనే గడిచి పోయిందని, తనను గెలిపిస్తే వివక్షత లేని పాలన అందిస్తామని బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం వంటి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గెలిచిన నాటినుండి సంవత్సరంలోపు పేద ప్రజలకు ఇండ్లు కట్టివ్వకపోతే రాజీనామా చేస్తానని పైడి రాకేష్ రెడ్డి అన్నారు. త్రిముఖ పోరులో ఆర్మూర్ ఎమ్మెల్యే పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే. దీంతో కింది స్థాయి కార్య కర్తల నుండి నాయకుల వరకు తీవ్ర ఉత్కంటతో ఎదురు చూస్తున్నారు.

ఓటుకు నోటు..
తీసుకోని కుటుంబం

- అందరికీ ఆదర్శం

నవతెలంగాణ-ఆర్మూర్

ఉమ్మడి జిల్లాలోనే ఒక నియోజకవర్గంలో 'ఓటుకు నోటు' తీసుకొని కుటుంబం గురుంచి తెలిస్తే ఆశ్చర్య పోతారు. అదే మంత్రి ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గం బాల్కొండ వివరాల్లోకి వెళితే స్వాతంత్రానికి పూర్వం రాజరిక పాలనలో అల్లయ్యా, కొండయ్య రాజుల కాలంలో క్షత్రియులుగా



బ్రహ్మ రౌతు నర్సింగ్‌రావు కుటుంబ సభ్యులు

పని చేసిన ఉమ్మడి రాష్ట్రంలోని సోమ క్షత్రియ (నాఖాష్) వారి కుటుంబాల్లో ఒక ఆదర్శ కుటుంబం ఉంది. కీశే బ్రహ్మ రౌతు లింబగిరి కుటుంబం అంటే నీతికి నిజాయితీకి పెట్టింది పేరు. బ్రహ్మ రౌతు లింబగిరి ద్వితీయ కుమారుడు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు బాల్కొండ నెహ్రూ నగర్ కాలనీ. వీరి కుటుంబంలో బీఆర్.నర్సింగ్ రావు, బీఆర్. మణెమ్మ మనే రావు, బి. శ్రావన్ కుమార్, బీఆర్.శిరీష, బీఆర్.లింబేష్, బి.నరేష్ కుమార్, మొత్తం (06)ఆరుగురు ఓటర్లు ఉన్నారు. తెలంగాణ శాసన సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మంగళ, బుధవారాల్లో బాల్కొండ లోని వివిధ ప్రధాన రాజకీయ పార్టీలు డబ్బు, మద్యం బాల్కొండ మండల కేంద్రంలో విచ్చల విడిగా పంపిణీ చేశారు. ఇందులో బాగంగా నెహ్రూ నగర్‌లో అయా పార్టీలు మంగళ, బుధవారాల్లో రాత్రి 9 నుండి అర్ధ రాత్రిలో పంపిణీ చేస్తూ ఉండగా బీఆర్.నర్సింగ్ రావు కంట పడగానే హుట హుటిన పరుగులు తీశారు. ఇందులో భాగంగా కొన్ని రాజ కీయ పార్టీల వారు డబ్బులు పంచు తుండగ బీఆర్.నర్సింగ్ రావు రహస్యంగా ఫోటోలు కూడా తీశారు. ఏ ఒక్క రాజ కీయ పార్టీ వారు డబ్బులు, మద్యం బి.అర్.నర్సింగ్ రావు ఇంట్లో ఇవ్వడానికి సాహసించలేదు పైగా బిఆర్.నర్సింగ్ రావు ఇంటికి రాలేక పోవడం విశేషం. ఏది ఏమైనా బాల్కొండలో ఈ ఒక్క కుటుంబం ఓటుకు నోటు తీసుకోలేదని తేలి పోయింది. 1985లో ప్రభుత్వ ఉద్యోగంలో వృత్తి రిత్యా సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాల రీజినల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌తోపాటు 1999 నుండి 2017 వరకు 18 సంత్సరాలు నిజామాబాద్ -12 ఆంధ్ర/తెలంగాణ బెటాలియన్ యన్‌సిసి(ఆర్మీ) ప్రథమ అధికారిగా విధులు నిర్వహించి 1255 మంది స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులను సైనిక శిక్షణలో భాగంగా నైతిక శారీరక శ్రమలో బీఆర్.నర్సింగ్‌రావు విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడంతో పోలీస్, ఫారెస్ట్, ఆర్మీ నేవీ ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. అవినీతికి వ్యతిరేకంగా "ఏసీఎఫ్" యాంటి కరప్షన్ ఫోర్స్(చిరంజీవి స్థాపించిన దళం)పోరాటం చేస్తున్నారు. 34 సంవత్సరాల 10 నెలల 09 రోజుల పాటు ఉద్యోగంలో చేరారు. ఈ ఎన్నికల్లోనే కాదు గత 62 సంత్సరాలుగా జరుగుతున్న ఏ ఎన్నికల్లోనూ ఏ పార్టీ నుండి కూడా ఓటుకు నోటు తీసుకోని కుటుంబం బీఆర్.నర్సింగ్ రావుదే కావడం విశేషం.

గట్టెక్కుతమా..?


- ఆందోళనలో అభ్యర్థులు

నవతెలంగాణ-బాల్కొండ

అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. ఇక ఫలితాల కోసమే అందరూ ఎదురుచూపు ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటి నుండి మండల పరిధిలోని ప్రాంతాల్లో కొనసాగిన ఓట్ల పండుగకు తెరపడింది. ఎన్నికల పోరు జరగడంతో గ్రామాల్లో పండగ వాతావరణం కనిపించింది. ప్రచారంతో పాటు ఓటరు మహాశయులకు నెల రోజుల పాటు ప్రాముఖ్యత లభించింది. ఇదిలా ఉండగా తాజాగా ఎన్నికలు ముగియడంతో అందరి దృష్టి ఫలితాలపై పడింది. ఎక్కడ చూసినా వాణిజ్య సముదాయాల వద్ద, ప్రధాన కూడలిల వద్ద ప్రజలు చర్చలు సాగిస్తున్నారు. ఆ నాయకుడు గెలుస్తాడు.. ఈ నాయకుడు గెలుస్తాడు.. ఆ పార్టీకి ఓట్లు వేస్తారు.. ఈ పార్టీకి లేదు.. అనే కోణంలో చర్చలు చేస్తున్నారు. ఇక ఫలితాలు మూడు రోజుల వ్యవధిలో వెలువడుతున్న దృష్ట్యా పోటీ చేసిన అభ్యర్థులతోపాటు అన్ని రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. గెలుపు ధీమాలో ఉన్నవారు మెజారిటీపై లెక్కలు వేసుకుంటుంటే.. మరో వైపు గట్టెక్కుతామా.. లేదా అన్న ఆందోళనలో ఉన్నారు. ఎన్నికల సందడిలో నిమగ్నమైన రాజకీయ నాయకులు ఇప్పుడు ఫలితాల విశ్లేషణపై దృష్టి సాధించారు.

3న వెల్లువడనున్న ఫలితాలు

బాల్కొండ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈనెల మూడో తారీఖున వెలువడనున్నాయి. కౌంటింగ్ రోజు కొద్ది గంటల్లోనే అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. అయితే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా తమ అభ్యర్థులను బరిలోకి దింపారు. గెలుపే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో హెూరాహెూరీగా ప్రచారం నిర్వహించారు. అన్ని పార్టీలు తమ అభ్యర్థుల ప్రచారాన్ని హెూరెత్తించాయి. ప్రచారపర్వం ఓట్లకు గాలం వేయడంలో అభ్యర్థులు వినూత్న శైలిలో ముందుకెళ్లారు. ప్రచారం కోసం తమ పార్టీ ప్రముఖ నాయకులను పిలిచి మరి ప్రచారం చేయించారు. ఎన్నికల ఫలితాలపై అన్ని పార్టీలలో ప్రస్తుతం దీనిపైనే ఆసక్తి చూపుతున్నారు. కీలకమైన ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి బ్రహ్మరథం పడతారో ఇంకొక్క రోజు వేచి చూడాల్సిందే.



నవతెలంగాణ

4న రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

డిసెంబర్ 4న హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆర్మూర్ రోడ్డు లోని మాణిక్‌బండార్‌లోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు హరిదా రచయితల సంఘం అధికార ప్రతినిధి నరాల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సరస్వతీరాజ్-హరిదా ప్రతిభా పురస్కారాలు ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య ఆర్. లింబాద్రి ముఖ్యఅతిథిగా, ప్రఖ్యాత రచయిత్రి డాక్టర్ అమృతలత, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి శంకర్, నవ్య భారతి విద్యాసంస్థల చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్ గౌరవ అతిథులుగా హాజరవుతారని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి కవులు కవయిత్రులు కవితా గానం చేస్తారని, జిల్లాలోని సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

పోలీస్ కిష్టయ్యకు నివాళి

- ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి



పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న ఇమ్మడి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 14వ వర్ధంతి సందర్భంగా ఇందల్‌వాయి మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందల్‌వాయి ధర్పల్లి వద్ద పోలీస్ కిష్టయ్య చౌక్ వద్ద శుక్రవారం ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి అధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతో పాటు ముదిరాజ్ సంఘాల సభ్యులు వేర్వేరుగా సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి మాట్లాడుతూ.. పోలీస్ కిష్టయ్య ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరుడైన వీరుడన్నారు. అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కిష్టయ్య అశయ సాధనకు ఎలాంటి కృషి చేయలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ముదిరాజ్ నాయకులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పట్టపగలే ఇసుక రవాణా



ఇసుక తీసుకెళ్తున్న ట్రాక్టర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాపుర్ వాగు నుండి శుక్రవారం పట్టపగలే ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తున్నా ఏ ఒక్క అధికారి పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రవాణా చేసే వారు రాత్రుళ్లో దొంగ చాటుగా తరలించుకుని పోయేవారు. కాని ఎన్నికల్లో అదికారులు బిజీగా ఉండటంతో తమకు అదుపు చేసే వారుండరనే ఉద్దేశంతో అక్రమంగా రవాణాకు ఉదయం, సాయంత్రం, రాత్రి అనే సమయం చూడకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మిట్ట మధ్యాహ్నం మండల కేంద్రంలో యథేచ్ఛగా రవాణా చేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఇకనైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అంతటా అదే చర్చ



- పాతవారికే పట్టమా.. కొత్తవారికి అవకాశం వచ్చేనా..?

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లాలో ఏ గ్రామానికి వెళ్ళిన, ఏ హెూటల్ వెళ్లిన, ఏ మండల ప్రాంతానికి వెళ్లిన, ఏ సమావేశానికి వెళ్ళిన, ఏ బస్సులో ప్రయాణించిన, ఆటోల్లో ప్రయాణించిన, ఓ... నలుగురు కలిస్తే అదే చేర్చగా కొనసాగుతుంది. ఏ రాజకీయ నాయకుడు గెలుస్తాడు..ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. ఆ రాజకీయ నాయకుడు గతంలో ఏం చేశాడు.. ఎన్నికల సమయంలో ఎవరికి ఎన్ని తాయిలాలు పంపిణీ చేశారు.. ఆ తాయిలాలు ఎంతవరకు ఆయనకు సహకరించ నున్నాయని, ఆ రాజకీయ నాయకులకు పరిచయాలు, ఆ వ్యక్తి నియోజకవర్గంలో ఎంతవరకు తెలుసు.. ఆ నాయకుని పార్టీ ఎంతవరకు సహకరిస్తుంది, ఆ నాయకుడు గతంలో ఏ స్థానం నుంచి పోటీ చేశాడు.. గతంలో పోటీ చేసిన స్థానంలోని సానుభూతి ఏమైనా ఉందా..? ఇలా అనేక రకాల ప్రశ్నలతో చర్చలు జరుగుతున్నాయి.. ఈ చర్చల్లో ఆ నాయకుడు ప్రభుత్వం ఉన్నప్పుడు ఆయన దగ్గర ఉన్న నాయకులను, కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకున్నారు. అటువంటిది ఆ నాయకుడి వద్దకు వాళ్ళ కాలనీల్లో ఉన్న సమస్యలను, వారి గ్రామంలో ఉన్న సమస్యలను, ప్రజా సమస్యలను తీసుకువెళ్ళినపుడు పట్టనట్టు వ్యవహరించారని చర్చించుకుంటున్నారు. మా నియోజకవర్గ నాయకుడు వారి కులవర్గానికి చెందినవారికి మాత్రమే, వారి కుటుంబ సభ్యులు దగ్గర బంధువులకు మాత్రమే పనులు చేస్తూ మిగతా అంతా వారి స్వార్థం కోసం పనిచేస్తున్నారని మరికొందరు చర్చించుకుంటున్నారు. మరికొందరు రాజకీయ నాయకులు ఏ స్థలం.. ఏ భూమి.. ఏ అడవి.. గుట్టను కబ్జా చేసేద్దాం అనే విధంగా కూడా మరికొందరు ప్రవర్తించారని చర్చలు కొనసాగుతున్నాయి. ఇదంతా ఒక విధంగా జరుగుతూ ఉంటే మరికొందరు రాజకీయ నాయకులు రాజకీయంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థల ద్వారా, సేవా సంస్థల ద్వారా అదే నియోజకవర్గంలో సహాయ సహకారాలు చేశారని అంటున్నారు. కొందరు పోటీ చేసి ఓటమిపాలైన నియోజకవర్గాలను వదలకుండా అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్నారు. ఎమ్మెల్యేగా పనిచేసిన వారు గెలుపొందుతారా..? ప్రస్తుతం పోటీలో ఉన్నావారు గెలుస్తారా... అని చర్చలు కొనసాగుతున్నాయి. మరి వీటి వెనకాల వారు చేసిన కృషి 15 రోజుల ప్రచారంలో ఎంతవరకు కొనసాగింది అనేది రేపటి వరకు ఎదురు చూడాలి. అప్పుడు గత నాయకులు గెలుస్తారా.. కొత్త నాయకులా...? అనేది తెలుస్తుంది.

నిజామాబాద్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఒకే ఉత్కంఠ నెలకొంది. ప్రతి నియోజకవర్గంలో ముక్కోణపు పోటీ నెలకొంది. ఆయా నియోజకవర్గాల్లో ఉన్న పార్టీల బలం, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఎవరికి వారుగా అభ్యర్థుల వ్యక్తిగత బలం, పార్టీల బలం వారు చేసిన సేవా కార్యక్రమాలు ప్రచారాలు అంతర్గత పరిణామాలు అన్ని ఫలితాల ద్వారా వెల్లడి కానున్నాయి. అప్పటి వరకు ఆగాల్సిందే.

రాష్ట్రస్థాయి నృత్యోత్సవంలో విజయ్ విద్యార్థినులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దామోదరుడికి సమర్పించిన కార్తీక నృత్యనీరాజన కార్యక్రమంలో రవీంద్ర కళాక్షేత్రం, బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లాల్లోని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ నృత్యోత్సవంలో విజయ్ హైస్కూల్లో 7వ తరగతి చదువుతోన్న జి. వైభవికృతి, 10వ తరగతి చదువుతున్న సి. హెచ్ సాన్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత, కరస్పాండెంట్. వి. ప్రభాదేవి చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు.



నృత్యోత్సవంలో పాల్గొన్న విద్యార్థులతో అమృతలత

ప్రమాదవశాత్తు నీట మునిగి ఒకరి మృతి

నవతెలంగాణ-ఏర్గట్ల

తడపాకల్ గోదావరి నదిలో నీట మునిగి ఒకరు మృతిచెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన చిటికెల వినోద్ (37) తడపాకల్ గోదావరి నదికి మొక్కు తీర్చుకోవడానికి శుక్రవారం వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీటి మునిగి చనిపోయినట్లు తెలిపారు. యువకుడు బతుకు దెరువుకోసం గల్ఫ్ వెళ్ళి వచ్చి ఈ మధ్యనే ఆటో తీసుకుని డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. యువకుడికి భార్య ఒక కూతురు ఉన్నట్లు సమాచారం.



వినోద్ మృతదేహం

ప్రలోభాలు.. తాయిలాలు..

- నోటు గట్టెంక్కించేనా?
- ఓటుకు నోటులా మారిన ఎన్నికలు
- ఇకనైనా ఈ వ్యసనం ఆగేనా?

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఓటర్లను మచ్చిక చేసుకొనేందకు రాజకీయ నాయకులు ప్రలోభాలు.. తాయిలాలు అలవాటు చేశారు. అది ఎలా అంటే ఓటు వేయాలంటే రాజకీయ నాయకులు ఏదో ఒక రకమైన తాయిలాలను, ప్రలోభాలకు లోను చేశారు. ఓటర్లకు ఇప్పుడు అవే వ్యసనంలా మారాయి. ముఖ్యంగా గత 5,6 అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే రాజకీయ నాయకులు రకరకాలుగా చికెన్, మటన్, మందు, విందు వంటి ప్రలోభాలకు అలవాటు చేసినప్పటికీ, వాటికంటే ఎక్కువగా డబ్బుకు అలవాటు అయిపోయారు.

ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలో రాజకీయ నాయకులు వారు ఎంచుకున్న ఓటర్లకు మాత్రమే డబ్బులు పంపిణీ చేసినప్పటికీ, మరికొంతమంది మంది రాజకీయ నాయకులు వారి పార్టీలకు సహకరించే ఓటర్లకు మాత్రమే డబ్బులు పంపించేశారు. ఇంకా కొంతమంది రాజకీయ నాయకులు అందరు ఓటర్లకు, అన్ని ప్రాంతాల వారికి, కాలనీవాసుల ఓటర్లకు కుటుంబానికి వెయ్యి చొప్పున పంపిణీ చేశారు. మరి కొంతమంది పార్టీ నాయకులు ఒట్టు వేసి వేయి రూపాయలు పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా ఇంకాకొన్ని ప్రాంతాలు, కాలనీల్లో డబ్బుల పంపిణీ పూర్తిగా జరగలేదు. అటువంటి ప్రాంతాల్లో ఓటర్లు మాకు డబ్బులు ఎందుకు పంపిణీ చేయలేదు అంటూ నిలదీశారు. అది ఒక నియోజకవర్గంలోనే కాదు, జిల్లాలోని పలు నియోజకవర్గాలలో ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. అంటే ఓటర్లు డబ్బుల పంపిణీకి అలవాటు పడిపోయి, డబ్బులు తీసుకునే విధంగా రాజకీయ నాయకులు అలవాటు చేశారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ప్రతి కాలనీకి, ప్రతి ఓటర్ కుటుంబానికి, డబ్బులు పంపిణీ చేసే పరిస్థితులలో కొందరు రాజకీయ నాయకులు లేకపోవడం, అదే విధంగా మరి కొంతమంది రాజకీయ నాయకులు ఇప్పుడు ఈ డబ్బులను పంపిణీ చేస్తే మేము అనుకున్నంతగా, ఆశించే మేరలో ఓట్లు రాబట్టుకోలేకపోవచ్చనే ఉద్దేశంతో ముందస్తుగానే డబ్బులు పంపిణీ ఆపివేశారు. ఇలా జరగడంతో ఓటర్లు కొన్ని ప్రాంతాలలో ఇబ్బందులకు గురయ్యారు. అందుకే రాజకీయ నాయకులు ఓటర్లకు డబ్బుల పంపిణీ చేయడం కానీ, ప్రలోభాలకు గురి చేయడం కానీ, చేయవద్దని మరికొంతమంది ఓటర్లు అంటున్నారు. రాజకీయ నాయకులు అలవాటు చేసిన తాయిలాలు పూర్తిగా మానుకొని, ప్రజల కోసం, ప్రజల శ్రేయస్సు కోసం, పనిచేసే నాయకులు వస్తే బాగుంటుందని కొంతమంది ఓటర్లు అనుకుంటున్నారు. అదే విధంగా జరిగితే ఓటర్లకు, రాజకీయ నాయకులు మేలే జరుగుతుంది, ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చు పెట్టి, తర్వాత విజయం సాధించి తర్వాత, ప్రజల సమస్యలను పట్టించుకోవడం వదిలేసి, వారు ఖర్చుపెట్టిన డబ్బులను ఏ విధంగా వసూలు చేసుకోవాలనే పనిలో ఉండిపోతారని ఓటర్లే అంటున్నారు.



ప్రయాణికులారా.. జర భద్రం

- గుంతలమయంగా పడంపల్లి, నాగల్‌గావ్ బీటీ రోడ్డు
- ప్రమాదకరంగా మారిన రోడ్డు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని నాగల్‌గావ్ గ్రామం నుంచి పడంపల్లి వెళ్లే బీటీ రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఇటీవలే కురిసిన వర్షానికి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రోడ్డుపక్కనే పొలం ఉన్న ఓ రైతు పంటకు రసాయన మందు పిచికారీ చేసిన తరువాత రోడ్డుపైన పడిన గుంతతో ప్రమాదాలు జరుగుతాయని ఆలోచించి పిచికారీ చేసిన మందు ప్లాస్టిక్ బ్యాగ్‌ను కర్రకు కట్టి గుంత వద్ద సూచిక ఏర్పాటు చేశారు. పదేండ్ల క్రితం నిర్మించిన బీటీ రోడ్డు నేడు గుంతల మయంగా మారడంతో రాత్రిపూట గుంతలను వాహనదారులు గుర్తించకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం రోడ్డు వేయాలనే సోయి లేకుండా ఉన్నారని ఆ గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడుపైన ఉన్న గుంతలను పూడ్చి వేసి, మార్గం సుగమం చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



గుంత వద్ద రైతు ఏర్పాటు చేసిన సూచిక

గురుకులంలో కిచెన్ షెడ్డు ఏర్పాటు

నవతెలంగాణ-ఎడపల్లి



ప్రిన్సిపాల్ సుహాసిని

ఎడపల్లి మండల పరిధిలో గల తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ఆవరణలో సంబంధిత శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి కిచెన్ షెడ్డును ఏర్పాటు చేశారు. మెంతం, పాలకూర, ఆకు కూరతో పాటు కాయగూరలను నాటారు. మెంతి కూర కోత దశకు వచ్చింది. పాఠశాల కళాశాలలో చదివే పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి ప్రత్యేక చొరవ చూపి అన్ని రకాల కాయగూరలతో పాటు ఆకుకూరల పంట పండిస్తున్నారు. స్వచ్ఛమైన సేంద్రియ ఎరువులతో కూరగాయల పంటలను పండిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి తెలిపారు.



ఆకుకూరను తెంపుతున్న విద్యార్థినులు

సహకరించిన వారికి కృతజ్ఞతలు

- బీఎల్‌ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సిద్ధిరాములు

నవతెలంగాణ-కామారెడ్డి



ప్రజాస్వామ్యాన్ని కాపాడే దిశలో తమ అమూల్యమైన ఓటు హక్కును కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు వినియోగించుకుని ఓటు వేశారని కామారెడ్డి నియోజకవర్గ బీఎల్‌ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.. తాను ఎన్నికల్లో పోటీ చేసిన సందర్భంగా ఇన్ని రోజులు తనతో ఉండి సహకరించిన తోటి మిత్రులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పౌరుడి చేతిలో ఉన్న గొప్ప ఆయుధం ఓటు అని, ఆ ఓటును సద్వినియోగం చేసుకున్న కామారెడ్డి నియోజకవర్గం ఓటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. కొన్నిచోట్ల ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన నియోజకవర్గ ప్రజలకు, పోలీసులకు, ప్రభుత్వ ఎన్నికల అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిడ్స్ నివారణకు కృషి చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-పిట్లం

ఎయిడ్స్ నివార ణకు కృషి చేయాలని ప్రభుత్వ వైద్య అధికారి శివకుమార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆస్పత్రులలో ఒకరికి వాడిన నీడిల్స్ మరొకరికి వాడకుండా జాగ్రత్త వహించాలన్నారు. సెల్యూన్ షాప్‌లలో సైతం ఒకరికి వాడిన బ్లేడ్లు మరొకరికి వాడకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సమద్, హెచ్ఈఓ భూమయ్య, పిహెచ్ఎన్, సూపర్‌వైజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య

- వర్ధంతి సందర్భంగా నివాళి

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ ఉద్యమ మలిదశలో ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ అని తెలంగాణ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో గల కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ విగ్రహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కానిస్టేబుల్ కిష్టయ్య సర్వీస్‌లో ఉండి, ఉమ్మడి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయానికి తీవ్ర మనస్తాపం చెంది తన రివాల్వర్‌తో కాల్చుకొని ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మలిదశలో ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా శ్రీకాంతాచారితో పాటు కానిస్టేబుల్ కిష్టయ్యకు తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో నీల నాగరాజ్ ముదిరాజ్, చింతల రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు మహేష్ ముదిరాజ్, పిల్లి మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, నర్సింలు, ప్రశాంత్, రాజు, కృష్ణ, హరీష్, చింతల దశరథ్, కాక నరసింహులు, చిట్యాల ప్రమోద్, గరిగలింగం ఆకుల నాగార్జున, గోవర్ధన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో కిష్టయ్య ముదిరాజ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సంఘం సభ్యులు

పిట్లం: మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. తమ విధి నిర్వహనే పరమావధిగా భావించి, సమాజ రక్షణకు పరితపించిన మహోన్నతుడని కొనియాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుడాల నవీన్, ఉపాధ్యక్షులు మార్గం పండరి, సెక్రెటరీ వడగామా దేవేందర్, అధికారి జి.రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: స్వరాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమంలో అమరులైన పోలీస్ కిష్టయ్య 14వ వర్ధంతిని మండలంలోని జానకంపేట్, సాటాపూర్ గేటు వద్ద ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం నాయకులు అమరులైన కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు (అంబం.వై) గంగా ప్రసాద్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో పోలీస్ కిష్టయ్య స్వరాష్ట్రం కోసం తన వద్ద ఉన్న రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నాయకులు గుర్తు చేశారు.

కిష్టయ్య త్యాగం మరువలేమని, స్వరాష్ట్రం కోసం కిష్టయ్య చేసిన పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. ఆయన త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని నాయకులు గుర్తు చేశారు. కార్యక్రమంలో పెసరి అంజనేయులు, అబ్బులు, భాస్కర్, మనోజ్ కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పిట్లంలో...



ఎడపల్లిలో...

ఎన్నికల ఫలితాలపైనే చర్చ

- పలుచోట్ల బెట్టింగ్‌లు

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంతో పాటు మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో ప్రతి గ్రామంలో ఎన్నికల ఫలితాలపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఏ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టే గెలుస్తుందని ఎవరి ధీమాలో వారుతున్నారు. కాంగ్రెస్ నాయకులు తమకు ఎగ్జిట్ పోల్స్ అనుకూలంగా రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బి.ఆర్.ఎస్ నాయకులు ఎగ్జిట్ పోల్స్ తప్పని వాదిస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యే గెలుపోటములపై బెట్టింగ్‌లు కడుతున్నారు. హెూటల్‌లో, కిరాణ దుకాణాల్లో, గ్రామ కూడళ్లలో ఏ పార్టీ గెలుస్తది.. దేనికి ఎన్ని సీట్లు వచ్చే అవకాశమున్నదో ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే ఎవరు ఎంత చర్చించినా.. ఏ సర్వే సంస్థలు ఎగ్జిట్‌పోల్స్‌లో చెప్పినా.. ఈ నెల 3వ తేదీన ఫలితాలు వచ్చేవరకు వేచి చూడాల్సిందే.



ఎయిడ్స్‌తో భయం లేదు

- అవగాహన కలిగి ఉండాలి
- మందులు వాడాలి
- ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీలో వైద్యుల సూచన



రెంజల్ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-రెంజల్/ఎడపల్లి

ఎయిడ్స్‌తో భయం లేదని.. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, పాజిటివ్ వచ్చిన వారు మందులు వాడాలని వైద్యులు సూచించారు. శుక్రవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ పాజిటివ్‌గా ఉన్న వ్యక్తి శారీరకంగా, లైంగిక సంబంధాల ద్వారా ఎయిడ్స్ సోకే అవకాశం ఉందని, ఒకరి రక్తం మరొకరికి ఎక్కించే సమయంలో కానీ, సిరంజీ వాడకం వల్ల కానీ ఈ ఎయిడ్స్ వచ్చే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. పాజిటివ్ నిర్ధారణ అయినవారికి ఐసిటీసీ ద్వారా వారికి అవగాహన కల్పించి మందులు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎయిడ్స్ పాజిటివ్ వచ్చినవారు భయపడవలసిన అవసరం లేదని, సాధారణమైన జీవితాన్ని కొనసాగించవచ్చన్నారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారిని భావన ఠాగూర్, హెచ్ఈఓ కరిపే రవీందర్, ఫార్మసీ సూపర్వైజర్ నారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ స్వరూప, ఆరోగ్య సిబ్బంది విజయ, స్వరూప, పవన్, ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

ఎడపల్లి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవి నివారణకు ఒక్కటే మార్గమని వైద్యులు అన్నారు. ఎడపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్లకార్డ్స్ చేత పట్టుకొని వైద్యులు ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి సోకిన వారి నుంచి వారికి వచ్చిన లక్షణాలను గుర్తించి దూరంగా ఉండడం ఒకటే మార్గమని వైద్యాధికారి వినీత్ కుమార్ రెడ్డి అన్నారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తులకు నివారణ కోసం మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి పాలనాధికారి రాములు, సూపర్వైజర్లు భారతి, రాజేశ్వర్, జీవమ్మ పుష్ప, శాంత, గంగమణి, రేఖ, ఆశావర్కర్లు, రాజమణి, అనసూయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ..

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య అధికారి వినీత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు ఆరోగ్య ఉప కేంద్రాలకు న్యూట్రిన్ కిట్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని కుర్నాపల్లి, జానకంపేట్, నెహ్రూనగర్ గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. న్యూట్రిషన్ కిట్స్ సుమారు 21 మందికి అందజేశామన్నారు. సెక్టర్‌కు మూడు చొప్పున న్యూట్రిషన్ కిట్స్ అందజేశామన్నారు. ఆయన వెంట ఆసుపత్రి పాలనాధికారి రాములు, సూపర్వైజర్లు రాజేశ్వర్, భారతి, జీవమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు, సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


ఎడపల్లిలో...

వామ్మో కుక్కలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ప్రతి గ్రామంలో కుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. వాటిని చూసి పిల్లలు, పెద్దలు జంకుతున్నారు. ఒక వైపు కుక్కలు.. మరోవైపు కోతులు రోడ్లపై సంచరించడంతో ప్రజలు తీవ్ర భయబ్రాంతులకు గురవుతున్నారు. వీటి నుంచి రక్షణ ఎలా పొందాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా చికెన్ సెంటర్ నిర్వాహకులు కోళ్ళ వ్యర్థాలను సమీపంలోనే పారవేయడంతో వాటిని తిని కుక్కలు జీవిస్తున్నాయి. ఇక కోతులు గ్రామాల్లోకి ప్రవేశించి ఇండ్లల్లో తినే ఆహారాన్ని ఎత్తుకెళ్తున్నాయి. ఇంటి తలుపులు మూసి ఉంచడం మరిస్తే ఇండ్లల్లోకి చొరబడుతున్నాయని ఎప్పుడు దాడి చేస్తాయో తెలియడం లేదని వాపోతున్నారు.



జుక్కల్ నియోజకవర్గంలో

81.80శాతం పోలింగ్ నమోదు

నవతెలంగాణ-మద్నూర్

ఈనెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జుక్కల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో 1,63,569 ఓట్లు పోలయ్యాయి. దీంతో జుక్కల్ నియోజకవర్గంలో మొత్తం 81.80శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనుచౌదరి ఐఏఎస్, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎండి ముజీప్ తెలిపారు.





బాన్సువాడలో

టీ తాగుతూ..

- సరదాగా గడిపిన స్పీకర్ పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాన్సువాడ పట్టణంలోని రహదారిపై ఉన్న ప్యాలెస్ హెూటల్లో టీ తాగి కాసేపు సరదాగా గడిపారు. గత రెండు మాసాలుగా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్న బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం సరదాగా బాన్సువాడ పట్టణంలో తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ ఓ టీ ప్యాలెస్‌కు వెళ్లి ప్రజలతో కలిసి ఇరానీ టీ తాగారు. టీ ప్యాలెస్‌లో టీ తాగుతున్న వివిధ గ్రామాల ప్రజలకు పలకరిస్తూ వారి భాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి టీ ప్యాస్ ప్యాలెస్‌కు వచ్చి టీ తాగడంతో అది చూసిన యువకులు ప్రజలు అక్కడికి తరలివచ్చి సెల్ఫీలు దిగడానికి పోటీపడ్డారు. అందరికీ ఆప్యాయతగా మాట్లాడుతూ అందరికి సెల్ఫీకి అవకాశం ఇచ్చారు. వారి వెంట సీనియర్ నాయకులు ప్రజలు ఉన్నారు.

నేటి నుంచి శ్రీ కాలబైరవ స్వామి ఉత్సవాలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి)లో వెలిసిన శ్రీ కాలబైరవ స్వామి వేడుకలు నేటితో ప్రారంభం కానున్నాయి. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఆలయానికి తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. ఐదు రోజులు స్వామి వారి వేడుకలను వివిధ రూపాల్లో కన్నుల విందుగా నిర్వహిస్తారు. నేడు శనివారం గణపతి పూజతో ప్రారంభమవుతుంది. ఆదివారం మధ్యాహ్నం బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలతో నైవేద్యాన్ని సమర్పిస్తారు. సోమవారం సాయంత్రం లక్ష దీపార్చనతో ఆలయం కాంతులతో విరజిమ్ముతుంది. మంగళవారం ఉదయం సంతతదారాభిషేకం, మధ్యాహ్నం స్వామి వారి డోలారోహణ (తొట్లే) అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన ఆకట్టుకుంటుంది. బుధవారం దక్షయ యజ్ఞం అగ్నిగుండంలతో స్వామి వారి ఉత్సవాలు ముగుస్తాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని, భక్తుల కోసం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేస్తుంది.



c m y k